

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 18 జూన్ 2025




# చంద్రగిరిలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

### ముంగళిపట్టు వద్ద జేసీబీలతో ఇసుకను తోడేస్తున్న వైనం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

చంద్రగిరిలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోక పోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తరచూ నాగయ్యగారి పల్లి వద్ద ఇసుక కోసం ఇరువర్గాల మధ్య ఘర్షణలు పడుతూ ఒకరిపై ఒకరు దాడులు పాల్పడ్డారు. ఇటీవల ఇసుక అక్రమంగా తరలిస్తున్న వారిని అడ్డుకోవడం కోసం వెళ్లిన వీఆర్వో పై అక్రమ రవాణా దారులు దుర్భాషలాడారు. గత ప్రభుత్వ హయంలో ఇసుక అక్రమ రవాణాపై నాగయ్యగారిపల్లి గ్రామస్తులు ధర్నాలు చేపట్టారు. ఇప్పుడు ఇదే గ్రామస్తులు ఇసుక కోసం ఆధిపత్య పోరులో ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నారు. ఇదంతా రెవెన్యూ అధికారులకు తెలిసే జరుగుతున్నదనే అనుమానాలు గ్రామస్థులు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే చంద్రగిరి మండలంలో ఇటీవల నాగయ్యగారి పల్లి, రెడ్డివారి పల్లి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా అదేవిధంగా భూకబ్జాలు జరుగుతున్నా



మిగతా 2లో

### మామిడి రైతులను ప్రభుత్వం

# అన్ని విధాలుగా ఆదుకుంటుంది

**జిల్లాలోని మామిడి రైతులు ఎవరు ఆందోళన చెందొద్దు**

**జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

జిల్లాలోని తోతాపూరి మామిడి రైతులను రాష్ట్ర ప్రభుత్వము అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్‌హాలు నందు కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డితో కలిసి మామిడి సేకరణపై మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. వాతావరణ పరిస్థితులు, రైతులు తీసుకున్న జాగ్రత్తలు వలన మామిడి దిగుబడి పెరిగిందని తెలిపారు. జనవరి నుంచి కూడా రైతులు మామిడి పండ్ల నాణ్యత క్వాలిటీ బాగుండాలని, మార్కెట్లో ఎక్కువ ధర రావాలనే ఉద్దేశంతో ఎరువులు వాడకం ప్రతిసారి రెండు మూడు సార్లు ఎరువులు వాడడం కంటే అదనంగా ఎక్కువ వాడడం జరిగిందని తెలిపారు. దీనివలన ఇన్పుట్ కాస్ట్ పెరగడం జరిగిందని తెలిపారు. గడిచిన రెండు మూడు సంవత్సరాల కంటే గుజ్జు పరిశ్రమ ఈ సంవత్సరం ఎగుమతి ఎక్కువ చేయడం జరిగిందన్నారు. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, ఉక్రేయిన్ యుద్ధం వలన మామిడి పల్ఫ్ ఎగుమతి అనేది చాలావరకు తగ్గిందని అన్నారు. పక్క రాష్ట్రాలైనటువంటి తమిళనాడు కర్ణాటకలో క్రిష్ణగిరి మార్కెట్ నుంచి మార్కెట్ గుజ్జు పరిశ్రమల

మిగతా 8లో




# పరీక్ష రద్దుతో... కలలు చిన్నా భిన్నం

**ఆల్ ఇండియా 5వ ర్యాంకర్ సూసైడ్**

**న్యాయం కోసం పోరాడిన విద్యార్థి**

**ప్రభుత్వ విపలతతో ప్రాణాలు కోల్పోయిన శ్రీ మాధుర్**

**నీట్ పరీక్షలు రద్దుతో ప్రతిభావంతుడైన విద్యార్థి మాథూర్ ఆత్మహత్య**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:**



నీట్ పరీక్షలు రద్దుతో నగరి నియోజకవర్గంలోని పుత్తూరు పట్టణానికి చెందిన మాధూర్ (26)అనే అత్యంత ప్రతిభావంతుడైన విద్యార్థి ఆత్మహత్య చేసుకు న్నాడు. బి.టెక్ పూర్తి అనంతరం బ్యాంక్ సంబంధించిన కాంపిటీషన్ పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించి, ముంబాయి బ్రాంచి ఎస్బీఐలో ఐటి మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అనంతరం 2022 సంవత్సరంలో నీట్ (నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఎలక్ట్రానిక్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ) (నీట్) పోటీ పరీక్షలు రాసి ఆల్ ఇండియా 5 ర్యాంకు సాధించారు. పరీక్షల అనంతరం నీట్ పరీక్షలు ఫలితాలు సంబంధించి ఎటువంటిసమాచారం, పురోగతి (ఎన్ఐఎల్) నుంచి రాకపోవడంతో కొంతమంది విద్యార్థలు ఫలితాలు కోసం కోర్టును ఆశ్రయించారు. అయితే నీట్ నిర్వహణ లోపభూయిష్టంగా ఉందని ప్రభుత్వం పరీక్షలను రద్దు చేసింది. దీంతో నీట్ పరీక్షలలో ఉత్తమ ర్యాంకు సాధించిన మాధుర్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ప్రభుత్వం నీట్ పరీక్షలను రద్దు చేయడంతో తన కష్టం, తను సాధించిన ర్యాంకు వృథా అయిందని తీవ్ర మనస్తాపానికిగురై శనివారం రాత్రి ముంబాయి లోని పీజీలో సూసైడ్ నోట్ రాసి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే మాధుర్‌తో మాట్లాడడానికి తల్లిదండ్రులు పోన్ చేయడం, మాధుర్ పోన్ తీయకపోవడంతో అనుమానంతో పీజీ యజమానులకు ఫోన్ చేశారు. అప్పటికే మాథూర్

మిగతా 2లో




## చంద్రగిరిలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

(మొదటిపేజీ తరువాయి)

ఎందుకు చర్యలు చేపట్టడం లేదనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. గత ప్రభుత్వ హయాంలో చంద్రగిరి సినిమా థియేటర్ వెనక వైపు ఉన్న స్థలాన్ని ప్రభుత్వ భూమి అని అప్పటి ఎమ్మార్వో సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. అలాంటి భూమిని ఇప్పుడు కబ్జా చేసుకుని ప్రహరీ గోడ నిర్మాణం చేసినా ఎమ్మార్వో మౌనంగా ఉండటం వెనక భారీగా ముడుపులు అందినట్లనే సంకేతాలు విని వస్తున్నాయి. విలువైన ఈ స్థలం కబ్జాలో రెవెన్యూ అధి కారులు, పై అధికారులకు తప్పుడు నివేదిక లు పంపినట్లు సమాచారం. ఈ వ్యవహా రంలో స్థానిక శాసనసభ్యులు ప్రమేయంపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మండలంలో ప్రభుత్వ భూమి కబ్జా అంటే రెవెన్యూ అధి కారులకు పండగే. విషయం తెలుసుకొని అక్కడకు వెళ్లడం కబ్జాదారులతో కుమ్మక్కై అందినకాడికి దోచుకొంటున్నారనే బలమైన వాదనలు వినిపిస్తున్నాయి. వీటిపై ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు లేకపోవడంపై ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు.

## వెల్ఫేర్ అసిస్టెంటు నుండి రక్షణ కల్పించండి..!

### పోలీసులను ఆశ్రయించిన ఎఎన్ఎం అన్నపూర్ణ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మిట్టపాలెం సచివాలయంలో పనిచేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ గుణశేఖర్ నుండి తనకు రక్షణ కల్పించాలని అదే సచివాలయంలో పనిచేస్తున్న ఎఎన్ఎం అన్నపూర్ణ మంగళవారం పోలీసులను ఆశ్రయించింది. తనతో పాటు పనిచేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ గుణశేఖర్ తన పని తాను చేసుకోకుండా నా పనిలో తలదూర్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తాను చెప్పినట్లు పనిచేయాలని నన్ను లైంగికంగా లొంగదీసుకోవటానికి ప్రయత్నిస్తూ ఉండటంతో నేను అతనికి వార్నింగ్ ఇచ్చానని ఫిర్యాదులో పేర్కొంది. అప్పటినుండి నన్ను నీచంగా మాట్లాడుతూ మిట్టపాలెం నుండి నిన్ను కుప్పానికి బదిలీ చేయిస్తానని బెదిరిస్తున్నాడని ఇతనితో గొడవ వద్దనుకొని ఓర్పుగా ఉన్నా అతని ప్రవర్తనలో మార్పు కనిపించలేదని ఆమె తెలిపింది. మంగళవారం గుణశేఖర్ నా పని నేను చేసుకుంటూ ఉండగా నువ్వు ఏదో మెసేజ్ పెట్టావట నా వెనక రాజకీయ నాయకులు ఉన్నారు. నిన్ను నెరబైలుకు బదిలీ చేస్తాను అక్కడ చెట్టు కింద పడుకుని నిద్రపో లేకుంటే సత్యవేడు పంపిస్తాను నా గురించి నీకు తెలియదు నీ అంతు చూస్తానంటూ ప్రతిరోజు బెదిరిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. నేను తనకు లొంగలేదని ప్రతిరోజు నన్ను హింసిస్తున్నాడని గుణశేఖర్‌పై చర్యలు తీసుకోవాలని అన్నపూర్ణ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## శిరీష కుటుంబాన్ని పరామర్శించిన మునిరత్నం

**కుప్పం, మేజర్‌న్యూస్:**



మండలంలోని నారాయణపురం ఘటనలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శిరీష కుటుంబాన్ని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు అనసూయ, తెలుగు మహిళలు పరామర్శించారు. శిరీష కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. బాధితురాలి పిల్లల భవిష్యత్తుకు టీడీపీ భాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

## సామాజిక సేవా కార్యకర్త చిన్నాకు జన్మదిన వేడుకలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని కల్లుపల్లికి చెందిన యూత్ ఆధ్వర్యంలో



సామాజిక సేవా కార్యకర్త చిన్న పుట్టినరోజు వేడుకలు కల్లుపల్లి గ్రామంలో మంగళవారం దళిత నాయకుడు సామాజిక సేవా కార్యకర్త. చిన్న పుట్టినరోజు సందర్భంగా కల్లుపల్లి యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయనకు సేవ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయ్, బాలకృష్ణ, కుమార్, అభిషేక్, మణి, హేమంత్, పవన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యల పరిష్కరించాలని వినతి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కు



స్వాగతం పలుకుతూ ట్రెజరీ పరిధిలో 1350మంది పెన్షనర్లు వున్నారని వారికి సంబంధించిన ప్రధాన సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేయడం జరిగిందని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గురు రాజారావు స్థానిక నాయకులు గౌస్, క్రిష్ణమూర్తి తెలిపారు.సమస్యలలో భాగంగా 2024-2025 ఆర్థిక సం" రానికి సంబంధించిన ఫారం16,26ఏ ఇవ్వాలని,పెన్షనర్ల పేస్లిప్పులలో ఫ్యామిలీ పెన్షనర్ల పేరు, పుట్టిన తేదీ లేని వారి వివరాలు నమోదు చేయాలని చనిపోయిన పెన్షనర్ల కు చెల్లించవలసిన దహన సంస్కారల సొమ్ము గత ఆరు నెలలుగా చెల్లించలేదని ఈహెచ్ఎస్ పథకంలో భార్యాభర్తలు ఇద్దరి వద్ద సభ్యత్వం రికవరీ చేస్తున్నారని అది ఒకరికి పరిమితి చేయాలని తెలిపారు.దీనిపై ఎస్ టి ఓ స్పందిస్తూ వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మోహన్,ఆంజప్ప, వీరభద్రగౌడు, మాలతి, గురుసామినాయుడు, అక్బర్ భాష, మధు, జ్ఞానాశ్వర్, వినాయకం, నాగభూషణం, కేశవులు రెడ్డి,నిజాం సాహేబ్, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసి హింసించిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళపై దాడి చేసిన వారిని కఠిన శిక్షించాలని ఆదేశించారు.అప్పు తీర్చలేదని మహిళను చెట్టుకు కట్టేసిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. కుప్పంలో మహిళపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు సీఎం ఆదేశించారు. అప్పు తీర్చలేదని కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో మహిళపై దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. మహిళను మునికన్నప్ప, అతని కుటుంబ సభ్యులు చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించారు. ఈ ఘటనపై మంగళవారం జిల్లా ఎస్పీతో సీఎం మాట్లాడారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీసులు చూడాలని ఆదేశించిన ముఖ్యమంత్రి బాధిత కుటుంబానికి అండగా ఉండాలని జిల్లా అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశాలిచ్చారు.



## పరీక్ష రద్దుతో... కలలు చిన్నా భిన్నం

(మొదటిపేజీ తరువాయి)

ఆత్మహత్య చేసుకుని మరణించ్చారని పీజీ నిర్వాహకులు మాథూర్ తల్లిదండ్రులకు తెలిపారు. ఈ సమాచారంతో మాథూర్



తల్లిదండ్రులు భోరున విలపిస్తూ ముంబాయి బయలుదేరారు. అక్కడ కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం అనంతరం మాథూర్ మృత దేహాన్ని వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

**మాథూర్ తల్లి సర్దలత, తండ్రి ఎస్.ఎస్.జార్జ్ ఆవేదన**

తమ కుమారుడు మృతికి ప్రభుత్వమే పూర్తి భాధ్యత వహించాలని భోరున విలపించారు. తమ కుమారుడుకు జరిగిన అన్యాయం మరేవిద్యార్థికి జరగకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమబిడ్డకు జరిగిన అన్యాయంపై సంబంధిత పరీక్షలు నిర్వాహకులపై తగు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ విషయమై ప్రధానమంత్రి మోడీ, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు వెంటనే స్పందించాలని కోరారు. అదేవిధంగా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ చొరవ తీసుకుని తమకు తగిన విధంగా న్యాయం చేయాలని కోరారు.

## కూటమి ప్రభుత్వంలో రైతులకు కష్టాలే

### జగన్ అంటే నమ్మకం... చంద్రబాబు అంటే మోసం అంటూ నిరసన

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఓటమి ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుండి రైతులకు కష్టాలే ఏర్పడ్డాయని జిల్లా వైకాపా ప్రచార కమిటీ అధ్యక్షులు బట్టే సుబ్రమణ్యం అన్నారు. మంగళవారం మండలంలో జగన్ అంటే నమ్మకం... చంద్రబాబు అంటే మోసం అంటూ వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు కే పద్మాక్ష రెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు నానా ఇబ్బందులను ఎదు ర్కొంటున్నారని, మామిడికి గిట్టుబాటు ధర లేకుండా మామిడి రైతుల కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయని, వేరుశనగ కాయలను రైతులకు సరిపోని రీతిలో అందించడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన రీతిలో హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయినప్పటికీ హామీలను నెరవేర్చలేకపోతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి ఎం రామయ్య, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు బోడి రెడ్డి నారాయణరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చిరంజీవి రెడ్డి, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు జగదీశ్ రెడ్డి, మాజీ సర్పంచులు రమేష్ రెడ్డి, పెద్దిరెడ్డి, బొమ్మైపల్లి సర్పంచ్ చొక్కా గోవిందయ్య, నాయకులు బొజ్జ రెడ్డి, ముని కృష్ణారెడ్డి గోవిందం, పురంధర్ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.



# సంబరాలు తప్పా.. హామీలు. అంతా తుస్సే...

### అనిల్ రెడ్డి మండిపాటు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో మండల అధ్యక్షులు అల్లూరు అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభు ప్రభుత్వంలో సంక్షేమం లేదు.. అవాస్తవాలు. సూపర్6 పథకాలతో ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. వైయస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతి పక్షం లో ఉన్న ప్రజల ప్రక్షాన పోరాడతామన్నారు. తల్లికి వందనం ఏడాది గడిచిన గుర్తుకు రాలేదని. ప్రజల పక్షాన మేము ఫీజు పోరు, తల్లికి వందనం ఎక్కడ అని రోడ్డెక్కితే తూ..తూ మంత్రంగా తల్లికి వందనం రావడం జరిగింది. అంతే కాకుండ ప్రజల తరుపున పోరాటాలు చేస్తుంటే మా నాయుకుల పైన కేసులు పెడుతున్నారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదు. వేము మా నాయకుడు జగన్ మోహన్ రెడ్డి, సూళ్ళూరుపేట ఇన్‌చార్జ్ కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు ప్రజలకు ఇచ్చిన హామీలు నెర వేర్చే వరకు మేము ప్రజల తరుపున పోరాడతామన్నారు. ఏడాది పాలన పేరుతో సంబరాలు చేసుకుంటు టపాసులు కాల్చుకుని సంతోష పడుతున్నారే తప్పా ప్రజలకు ఇచ్చిన హామీలు తుస్సే అని ఎద్దేవ చేశారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేసి ప్రజల మన్ననలు పొందిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు గతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను మోసం చేశారో. మళ్ళీ అధికారంలోకి వచ్చిన తరువాత మోసం చేస్తూనే ఉన్నారు. అనంతరం వెన్నుపోటు పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కె.పి.రెడ్డి, జెట్టి వేణు, సుబ్రమణ్యం రెడ్డి, ఆలవల సురేష్, బాబు రెడ్డి, హుస్సేన్, రామక్రిష్ణారెడ్డి, రాజశేఖర్, హర్షవర్షన్ రెడ్డి, ప్రసాద్‌లు పాల్గొన్నారు.



## పానగల్ గంగమ్మకు సారే సమర్పణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పానగల్ జాతరకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరపున సారే సమర్పించారు. ఈ కార్యక్రమంల బొజ్జల బృందమ్మ. మాజీ మార్కెటింగ్ చైర్మన్ చెంచయ్య నాయుడు. పట్టణ టిడిపి అధ్యక్షులు విజయ్‌కుమార్. తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంఠ రమేష్. సత్ర వాడ ప్రవీణ్. 30 వార్డు ఇన్చార్జి దేవి మోహన్. 28వ వార్డు ఇంచార్జ్ భాస్కర్ గౌడ్. యువత అధ్యక్షులు హేమంత్‌కుమార్. 33వ ఇంచార్జ్ ఆర్ముగం. 32వ ఇంచార్జ్ పోలూరు శ్రీనివాస్ రెడ్డి. జయకృష్ణ చంద్రమ్మ వంకాయల సిద్దులయ్య. గంగలపూడి హరి ఖాదర్ బాషా. ప్రవీణ్. లక్ష్మీనారాయణ. బత్తిరెడ్డి. దేవస్థానం సిబ్బంది. భక్తులు పాల్గొన్నారు.



## హేమాక్షి రాయల్‌కు ఘన సన్మానం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులుగా ఎన్నికైన వికృత మాల మాజీ సర్పంచ్ హేమాక్షి రాయల్‌ను ఏర్పేడు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. వారు గజ పూలమాలు వేసి దుస్సాలవతో ఘనంగా సన్మానించిన వికృత మాల, మునగలపాలెం, చెల్లూరు గ్రామలు నాయకులు కడియం మనీ, చందు గౌడ్, దాము విజయ్, నవీన్, నరేష్, కృష్ణ తదితరులు కలిసి కేక్ కట్ చేసి హేమాక్షి రాయలను ఘనంగా సన్మానించారు. హేమాక్షి రాయల్ మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలు మేరకు మండలంలో తెలుగు యువతకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని, మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు.



## సాధారణ సర్వసభ్య సమావేశం

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ వెంకటరమణమ్మ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధికారులు ప్రజాప్రతి నిధులు మండలంలో నెలకొని ఉన్న సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ గోపీనాథ్, జడ్పిటిసి శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు, కుమారస్వామి రెడ్డి, చంగయ్య, ప్రజాప్రతి నిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గూడూరుకు చెందిన డాక్టర్ బండి శ్యాం సుందర్ రావు(మయూరి శ్యామ్ యాదవ్)ను నియమించారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసేందుకు తను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పెరుమాళ్ళ పద్మజ యాదవ్ రాష్ట్ర నేతలు రాయి రమణయ్య, డాక్టరు గుండాల సురేంద్ర, రజిని, పద్మమ్మ, బీసీ నాయకులు పాల్గొన్నారు.



## ఆసుపత్రి కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ కోరారు. మంగళ వారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏపీ మెడికల్ శానిటేషన్ కాంట్రాక్ట్ యూనియన్ కార్మికుల పార్టీ శాఖ మహా సభ జరిగింది. సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి నెల క్రమం తప్పకుండా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యం అని తెలిపారు. ఏపీ మెడికల్ శానిటేషన్ కాంట్రాక్ట్ యూనియన్ కార్మికుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా చెంగమ్మ, సహాయ కార్యదర్శిగా సెల్వి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నారాయ, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు తలారి మస్తానయ్య పాల్గొన్నారు.



## మహిళపై దాడి చేస్తే ఉపేక్షించేది లేదు : డీఎస్పీ

**మారుమూల గ్రామాలలోని ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తాం**

**నిందితులను అరెస్టు చేసిన పోలీసులు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పరిధిలో మహిళపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేసినట్టు డిఎస్పి పార్థసారథి తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యాలయం నందు నారాయణపురం గ్రామంలో అప్పు చెల్లించలేదని మహిళను చెట్టుకు కట్టేసిన ఘటన పై కుప్పం డీఎస్పీ పార్థసారథి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం మండలం నారాయణ పురం గ్రామంలో శిరీష అను మహిళ పై కొంతమంది దాడి చేసిన ఘటన సామాజిక మాధ్యమాల ద్వారా తెలిసిందన్నారు. వెంటనే స్పందించిన పోలీసు సిబ్బంది బాధితురాలికి రక్షణ కల్పించడం జరిగిందన్నారు. అయితే శిరీష దంపతులు గ్రామంలో కొంతమంది వద్ద అప్పు తీసుకుని సకాలంలో చెల్లించలేదని, ఈ క్రమంలో రుణదాత మునెప్ప, తన కుటుంబ సభ్యులు రాజా, వెంకటమ్మ, జగదీశ్వరి అనే నలుగురు మహిళలు తన కొడుకు ముందే చెట్టుకు కట్టివేసి, దాడి చేసినట్టు తెలిపారు. ఈ విషయమై బాధితురాలి నుండి ఫిర్యాదు తీసుకుని, నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్ కు పంపినట్టు తెలిపారు. ఈ ఘటన కేవలం చట్టాలపై అవగాహన రాహిత్యంతో, రెండు కుటుంబాల మధ్య జరిగిన నగదు లావాదేవీలకు సంబంధించి జరిగిందన్నారు. ఇందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామన్నారు. అలాగే మారుమూల గ్రామాలలోని ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

## వెన్నుపోటుకు పర్యాయపదం నువ్వే జగన్

**గూడూరు, మేజర్‌న్యూస్:** వైసిపి నాయకులు రాష్ట్రంలో అరాచకాలకు పర్యాయ పదంగా ఉంటే తెలుగుదేశం ప్రభుత్వంపై అప్రస్తుత ఆరోపణలతో పుస్తకాలు విడుదల చేయడం సిగ్గు చేటని పట్టణ పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు ఆరోపించారు. మంగళవారం మద్యాహ్నం వైసిపి వెన్నుపోటు పుస్తకావిష్కరణపై పట్టణంలోని క్యాంప్ కార్యాలయం నందు ప్రెస్ మీట్ నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ వెన్నుపోటుకు అసలు నిదర్శనం మీ పార్టీ అధినేత అని విమర్శించారు. బాబాయ్ గొడ్డలి పోటుతో మొదలు పెట్టి మీరు అమ్మ చెల్లికి ఆస్థిలో వాటా, రాజకీయంగా పదవులు ఇవ్వాల్సి వస్తుందని చెల్లికి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. మీ నాయకుడు మీరా వెన్ను పోటు గురించి మాట్లాడేది అని అన్నారు. మీరు అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని ఈ రోజు మా నాయకుడు ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి 15 వేలు ఇచ్చిన ఘనత మా నాయకుడుద న్నారు. సంవత్సరంలోనే రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. ఈ పమావేశంలో తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్‌కుమార్, వెంకటేశ్వర్లురాజు, భాస్కర్‌రెడ్డి, అమర్, ఇజ్రాయేల్ కుమార్, అబ్దుల్ రహీం, సునీల్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్‌కు ప్రవీణ్ శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సోమవారం తిరుపతి జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన శశిధర్ కు తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శశిధర్ మాట్లాడుతూ ప్రతి క్రీడాకారునికి అలాగే క్రీడా సంఘానికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్.శ్రీధర్, కోశాధికారి సాయికుమార్, ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి రెడ్డప్ప,శాప్ కోచ్‌లు మాలిని, ఆది, ప్రేమ్, గోపి, హరి, హిందూజ తదితరులు పాల్గొన్నారు.





## రసాభసగా మున్సిపల్ మీటింగ్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మునిసిపల్ బడ్జెట్ సమావేశం రసాభాసగా మారింది. వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య వాగ్వాదాలు, వివాదాలు చోటుచేసుకున్నాయి. నాయుడుపేట మున్సిపల్ సమావేశం రసాభాసగా మారింది. ప్రజల సమస్యలు పక్కనపెట్టి వారికి రావాల్సిన కాంట్రాక్టు బిల్లుల విషయంలో వాదోపవాదనలు జరిగాయి. గత ప్రభుత్వంలో చేసిన వర్కులకు బిల్లులు చెల్లించాలని కౌన్సిల్ సభ్యులు డిమాండ్ చేశారు. వైస్ ఛైర్మన్లు వెంకట కృష్ణారెడ్డి, షేక్ రఫీ మధ్య వాగ్వాదం జరిగింది. కమిషనర్, ఛైర్పర్సన్ చొరవతో గొడవ సద్దుమణిగింది. అనంతరం మున్సిపల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు ప్రజాప్రతిని ప్రజలు పాల్గొన్నారు.

## కంభం రామలింగం పిళ్ళై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బీవీ.పాలెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను కంభం రామలింగం పిళ్ళై ఫౌండేషన్ ఆధ్వర్యం లో పాఠశాల కింద భాగంలో 2 లక్షల రూపాయలతో టైల్స్ ను వేసి అభివృద్ధి చేశారు. ఈ కార్యక్రమం బిఎల్‌బి ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ ఆర్.భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు అంతేకాకుండా పాఠశాలలో చదువుతున్న 130 మంది విద్యార్థులకు 1లక్ష 60 వేల రూపాయల విలువగల దుప్పట్లను కూడా వితరణ చేశారు. దీంతో బీవీ పాలెం గ్రామ సర్పంచ్ ప్రకాష్ కంభం రామలింగం పిళ్ళై ఫౌండేషన్ వారిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో పూడి వైఎస్ఆర్సిపి వైస్ సర్పంచ్ అనిల్, బి వి పాలెం వైస్ సర్పంచ్ రఫీ, కుమార్, రాజేంద్ర, సైన్‌షా, అబూబక్కర్, అజిత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





# టీటీడీ పాలకమండలి అత్యవసర సమావేశం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో మంగళవారం టీటీడీ పాలకమండలి అత్యవసర సమావేశం నిర్వహించారు. చైర్మన్ బిఆర్ నాయుడు అధ్యక్షత నిర్వహించిన అత్యవసర పాలకమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కర్ణాటక సీఎం, డిప్యూటీ సీఎంలను కలిసిన సందర్భంగా వారి అభ్యర్థన మేరకు బెంగుళూరులోని ప్రధాన ప్రాంతంలో శ్రీవారి ఆలయం నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామని ఇందుకు కావాల్సిన 47 ఎకరాల స్థలాన్ని కర్ణాటక ప్రభుత్వం కేటాయించగానే ఆలయం నిర్మించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలియజేశారు. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డీ.కుమార స్వామి కేంద్ర ప్రభుత్వం నుండి టీటీడీకి 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించేందుకు ముందుకు రావడంతో త్వరలోనే బస్సులను తిరుమలకు తీసుకొచ్చేందుకు అన్నివిధాలా కృషి చేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తిరుపతిలో ఏర్పాటు చేయనున్న సీఎస్ఐఆర్ ల్యాబ్ కు లీజు పద్ధతిలో టీటీడీ స్థలాన్ని కేటాయించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపిన ఆయన%%.తద్వారా టీటీడీ వినియోగించే నెయ్యి, నీరు, ఆహార పదార్థాల నాణ్యతను ఉచితంగా తనిఖీ చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక టీటీడీ కళాశాలను ఆధునీకరించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. టీటీడీలోని లెక్చరర్ పోస్టుల భర్తీని నిలిపివేయాలని ఏపీపీఎస్సీకి సిఫార్సు. ఇప్పటికే పని చేస్తున్న 200 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేశామని అన్నారు. సమరసతా సేవా ఫౌండేషన్ సహకారంతో ప్రస్తుతం నిర్వహిస్తున్న అర్చకుల శిక్షణా కార్యక్రమంతో పాటు వివిధ వ్రతాలు, పూజా విధానాలలో కూడా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. విద్యార్థుల్లో హైందవ సనాతన ధర్మం నేర్పిన మానవీయ విలువలను, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల్లో శిక్షణ ఇవ్వడానికి సద్గమయ కార్యక్రమాన్ని టీటీడీకి చెందిన ఏడు పాఠశాలల్లోని దాదాపు 1600 మంది విద్యార్థులకు డే స్కాలర్ విధానంలో శిక్షణ ఇస్తోందని తెలిపారు. టీటీడీ విద్యా సంస్థల్లోని విద్యార్థులకు హిందూ సనాతన ధార్మిక విలువలతో పాటు తెలుగు సాంస్కృతిక వైభవంలో శిక్షణ ఇవ్వడంలో భాగంగా మన వారసత్వం అనే కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. వరలక్ష్మీ వ్రతం పర్వదినాన తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో సౌభాగ్యం పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆమోదముద్ర వేశామని తెలియజేశారు. అదేవిధంగా అక్షర గోవిందం, హరికథా వైభవం, భగవద్గీత అనుష్టాన బోధన, భజే శ్రీనివాసం, వన-నిధి, గిరి జనార్దనం, సన్మార్గం వంటి కార్యక్రమాలను నిర్వహించి జన బాహుళ్యంలోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టామన్నారు.



# సుపరిపాలన సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

- మాది పనిచేసే ప్రభుత్వం
- సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువచేస్తున్నాం
- తల్లికి వందనం పథకాన్ని
- చిత్తశుద్ధితో అమలు చేశాం
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సుపరిపాలన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో కొనియాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని ఆయన తెలిపారు. గత వైకాపా ప్రభుత్వ అసమర్థత వల్ల రాష్ట్రం ఆర్థిక పరిస్థితి దివాలా తీసినా, సి.యం.చంద్రబాబు అపార అనుభవం, పాలనా దక్షతతో తల్లికి వందనం పథకం అమలయ్యిందనీ, కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందని, ఫలితంగా సర్వత్రా విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. అందుకనే మాది పనిచేసే ప్రభుత్వమని ఎంపీ దగ్గుమళ్ళ ఉద్ఘాటించారు. తల్లికి వందనం పథకం విజయవంతంగా అమలవుతున్న నేపథ్యంలో ఢిల్లీలో ఉన్న ఎంపీ మంగళవారం ఓ ప్రకటనలో స్పందించారు.వేసవి సెలవులు ముగిసిన తక్షణం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెప్పినట్టుగానే విద్యాసం వత్సరం ప్రారంభంలోనే ఓ కుటుంబంలో ఎంత మంది పిల్లలు విద్యనభ్యసిస్తున్నారో వారందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేసి.,జూన్ 12వ తేదీనే.. విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసి, పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. ప్రజలకు జవాబు దారిగా పనిచేస్తున్న మా ప్రభుత్వం పనితీరును, చూసి ఓర్వలేని వైకాపా నాయకులు పనికట్టుకొని పనిచేసే ప్రభుత్వం పై బురదజల్లడం సరికాదని హితవు పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి వైపు పయనిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వారు పని చేయడం శుభపరిణామమన్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తాము కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను రాబట్టి నవ్యాంధ్ర నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తామని ఎంపీ దగ్గుమళ్ళ తెలిపారు.

# బాధితురాలి పిల్లల విద్యాభ్యాసాలకు సంబంధించి పూర్తి బాధ్యత టీడీపీ తీసుకొంటుంది : ప్రభుత్వ విప్ శ్రీకాంత్



**కుప్పం, మేజర్ న్యూస్:** బాధితురాలి కుమారుడు, కుమార్తెలకు సంబంధించి విద్యాభ్యాసాలకు తెలుగు దేశం పార్టీ పూర్తి బాధ్యత తీసుకొంటుందనీ కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ పొలిటికల్ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన తిమ్మరాయప్ప సతీమణి శిరీషను వడ్డీ వ్యాపారి సోమవారం నారాయణపురంలో చెట్టుకు కట్టివేసి వేధించడం చాలా బాధాకరమని అన్నారు.ఈ విషయం పై బాధితురాలు శిరీషతో రాష్ట్ర హోం మంత్రి అనితతో మాట్లాడించడం జరిగిందనీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఆమె కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ ఆదుకుంటుందని హామీ ఇవ్వడం జరిగిందనీ తెలిపారు.వడ్డీ వ్యాపారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాధితురాలి కుమారుడు, కుమార్తె లకు సంబంధించి విద్యాభ్యాసాలకు తెలుగుదేశం పార్టీ పూర్తి బాధ్యత తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

# వసతి గృహాల్లో ఆకస్మిక తనిఖీ

చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్: మండలంలోని వసతి గృహాలను ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ మండల ప్రత్యేక అధికారి విజయ్ కుమార్ తనిఖీ చేశారు. చౌడేపల్లి గల బాలికల ఎస్సీ, బాలుర బిసి వసతి గృహాల్లో ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. బాలికల వసతి గృహంలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. మరుగుదొడ్లు, వంటగది తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య చర్యలు పాటించాలన్నారు. పనుల్లో నాణ్యత పాటించాలని కాంటాక్ట్ టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ సోమశేఖర్ శ్రీనివాస్, ఏఈఈలు సురేష్ రెడ్డి చందన, సిబ్బంది పాల్గొన్నారు.



# పాలమాకులపల్లె పాఠశాలను మూయవద్దు : తల్లిదండ్రుల నిరసన

**పలమనేరు మేజర్ న్యూస్:** మండలంలోని కొలమాసనపల్లి పంచాయతీ, పాలమాకులపల్లి గ్రామస్తులు స్కూళ్లను విలీనం చేయడంపై పాఠశాల గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు. వారి తల్లిదండ్రుల కథనం మేరకు... పాలమాకులపల్లి ప్రాథమిక పాఠశాలలో సుమారు 30 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పాఠశాలను దిగువ కల్లాడు గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలతో విలీనం చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ రెండు గ్రామాల మధ్య రెండు కిలోమీటర్ల దూరం ఉంది. దారి పొడవునా క్వారీ నుంచి వచ్చే ట్రక్కులు నిరంతరం తిరుగుతుంటాయి. చెన్నై బెంగళూరు ఎక్స్ప్రెస్ హైవే దాటుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉంద న్నారు. అంతేకాకుండా సుమారు పది చెరువుల నుంచి నీరు ప్రవహించే వాగు దాటుకొని దిగువ కల్లాడు గ్రామానికి చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొని ఉన్నందున గ్రామస్తులు తమ పిల్లలను పాఠశాలకు పంపించడానికి సాహసం చేయలేకపోతున్నారు. మార్గమధ్యంలో ఏదైనా ప్రమాదం జరిగితే జవాబుదారీగా ఎవరు ఉంటారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడున్న పాఠశాలనే కొనసాగించాలని లేదంటే పిల్లలకు బడి మాన్పించడం తప్ప మరొక దారి లేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, కలెక్టర్ సుమిత్ కుమార్ స్పందించి పాలమాకులపల్లి పాఠశాలను కొనసాగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణం సంత మైదానం పాఠశాలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పిల్లలకు నాణ్యమైన బట్టలు షూస్ పుస్తకాలు మోసే బ్యాగు పుస్తకాలను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్ శ్రీకాళహస్తి పట్టణ టిడిపి అధ్యక్షులు విజయకుమార్ ఎంఈఓ బాబయ్య చేతులు మీదుగా డాక్టర్ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా సామాగ్రిని పిల్లలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు షాకీ ర్యాలీ మాజీ టౌన్ బ్యాంకు డైరెక్టర్ ఖాదర్ భాషా అస్మత్ గుత్తా విజయ్ నాయుడు పాల్గొనడం జరిగింది.

# షార్ కు బెదిరింపు కాల్...

## సేలం యువకుడి అరెస్ట్..

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** శ్రీ హరి కోట అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో కేంద్రానికి ఉగ్రవాదులు ప్రవేశించారు అంటూ ఆదివారం తెల్లవారు జాము న చెన్నై పోలీసులకు పోన్ చేయడంతో అటు కేంద్ర బలగాలు ఇటు సూళ్ళూరుపేట పోలీసుల శ్రీ హరి కోట లో గాలింపు చర్యలు చేపట్టారు. ఎక్కడ ఎలాంటి టెర్రటిస్టులు ఆచూకీ లేదని ఎవరో కవాలని చేశారని అనుకుని విచారణ చేపట్టి న సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి క్రిష్ణా ఎట్టికేలకు షార్ కు పోన్ చేసి కలకలం సృష్టించిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ చేయగా తమిళ నాడు రాష్ట్ర 0 సేలం జిల్లాకు చెందిన విజయ్ బాబు అనే యువకుడు తప్ప డు సమాచారంతో ఇదంతా జరిగింది ని అయితే పోన్ చేసిన విజయ బాబు మనాసిక రోగిగా ఉన్నట్లు సే లం పోలీసుల రికార్డు ల ద్వార వెల్లడింది. తప్పుడు సమాచారం ఇచ్చిన వ్యక్తి పై పోలీసు లు కేసు నమోదు చేశారు.



# మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

## జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి. విద్యాధరి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో మామిడి రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని, అపోహలను నమ్మి ఆందోళన చెందవద్దని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి. విద్యాదరి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ తోతాపూరి మామిడి కాయల కొనుగోలు ప్రక్రియ పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 98 వేల ఎకరాలలో దాదాపు 5 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి పండిస్తున్నారన్నారని, పంట దిగుబడి క్రమంగా పెరుగుతున్న దన్నారు. జిల్లాలో 35 ప్రాసెసింగ్ యూనిట్‌లు ఉండగా అందులో 27 పరిశ్ర మలు మాత్రమే మామిడి పండ్ల ప్రాసెసింగ్ చేస్తున్నాయన్నారు. గుజ్జు పరిశ్ర మల ద్వారా ప్రతి రోజూ దాదాపు 7 వేల మెట్రిక్ టన్నుల మామిడి ప్రాసెసింగ్ జరుగుతున్నదన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మామిడి దిగుబడి అధిక మొత్తంలో ఉంటున్నదని, 2023 సం.లో సైతం అధిక దిగుబడి వచ్చిందని, ఆ సమయంలో గుజ్జు పరిశ్రమలు అధిక మొత్తంలో మామిడి పండ్ల ప్రాసెసింగ్ చేయడం జరిగిందని, అందులో దాదాపు 40 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ఇంకా పరిశ్రమల వద్ద మిగిలి ఉందని అన్నారు. ఈ కార ణంగా ఈ సంవత్సరం గుజ్జు పరిశ్రమల నుండి డిమాండ్ తక్కువగా ఉందని, దీనితో మామిడి ధర తక్కువ పలుకుతున్నదన్నారు. మామిడి రైతులు నష్టపో కూడనే ఉద్దేశంతో తోతాపురి మామిడి కి.లో రూ.12 గా ధర నిర్ణయిస్తూ జూన్ 6న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందని, ఇందులో గుజ్జు పరి శ్రమలు రూ.8 లు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.4 మద్ధతు ధర ను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేస్తుందని తెలిపారు. 38 ర్యాంపులు, 2 మండీల వద్ద అమ్ముకునే రైతులకు కూడా ప్రభుత్వం రూ.4 మద్ధతు ధర ను అందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడానికి జిల్లాలో కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడం జరిగిందన్నారు. మామిడి కాయల కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించడానికి ప్రతి ప్రాసెసింగ్ యూనిట్, మండీలు, ర్యాంప్ వద్ద హార్టీకల్చర్, అగ్రి కల్చర్ అసిస్టెంట్ మరియు ఒక వి ఆర్‌ఓతో కూడిన రెండు బృందాలను ఏర్పాటు చేశామని, ఒక బృందం ఉద యం 8 గం. ల నుండి మ.2 గం.ల వరకు, మరొక బృందం మ. 2 గం. ల నుండి రాత్రి 8 గం. ల వరకు తోతాపురి మామిడి రైతుల వివరాలు, వారి ఆధార్, బ్యాంక్ అకౌంటుల వివరాలు, తదితరా లను సేకరించి పంపుతారని, రైతులకు సబ్సిడీ కొరకు ఈ వివరాలను ప్రభు త్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ప్రతి మండలాలకు మండల స్థాయి ఇంచార్జ్ లను నియమించడం జరిగిందని, ప్రాసెసింగ్ యూనిట్ లు ఎక్కువగా ఉన్న పూతలపట్టు, తవణంపల్లి, గుడిపాల మండలాలకు జిల్లా స్థాయి అధికారులను ఇంచార్జ్ లుగా నియమించి పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియను జిల్లా స్థాయిలో పర్యవేక్షించడం జరుగుతుందని, జిల్లా సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, మూడు షిఫ్ట్ లలో సిబ్బంది పని చేస్తారన్నారు. జిల్లాలోని మామిడి రైతులకు ఎలాంటి సం దేహాలు ఉన్నా08572-242777, 9491077325 హెల్ప్ లైన్ కు సంప్రదించాలని కోరారు. మార్కెటింగ్ శాఖ ఏ డి, లీగల్ మెట్రాలజీ మరియు డిటిల ద్వారా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ర్యాంప్ లు, మండీల వద్ద మామిడి కొనుగోలు ధరలను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లు జూన్ 7 నుండి గుజ్జు తయారీ ప్రారంభించాయని, అప్పటి నుండి రైతులు, కొనుగోలుదారులు, ప్రాసెసింగ్ యూనిట్‌లతో జిల్లా యంత్రాంగం అండగా నిలుస్తున్నదన్నారు. తోతాపూరి మామిడి కొనుగోలు కు సంబంధించి రైతులు ఆందోళనకు గురి కావడం జరుగుతున్నదని, మామిడి ధరను క్రమంగా రూ.6 కు తగ్గకుండా చూస్తున్నామని, రైతులు గుర్తించాలన్నారు. రైతులు తొందరపడి పక్వానికి పక్వానికి రాని మామిడికాయలు కోసి తీసుకురావడం వల్ల అది పండు మారడానికి ఎక్కువ రోజులు సమయం తీసుకుని ఫలితంగా నాణ్యత తగ్గిపోవడమే కాకుండా ఎక్కువ ప్రాసెసింగ్ చేయడానికి ఉండదు. రైతులు పక్వానికి వచ్చిన కాయలను కోసి ఫ్యాక్టరీలకు తరలించాలి ఫ్యాక్టరీల వద్ద ఆలస్యం అవుతున్నప్పుడు దయచేసి కాయలు కోతలు కొంతమేరకు ఆలస్యం చేయాలి లేనట్లయితే కాయలు కోసి ఫ్యాక్టరీ ముందు రెండు రోజులు మూడు రోజులు నిలపడం వల్ల కాయల నాణ్యత చెడు పోతుంది. పండు బారుతాయి. ఏ వారం ఎంత కాపు వస్తుంది, జూన్ మాసం, జూలై మాసం, ఆగస్టు మొదటి వారం లోపల మామిడికాయలు నాణ్యతగా ఉంటాయని తెలిపారు గత ఎనిమిది రోజుల నుంచి తోతాపూరి మామిడికాయలు 38 వేల టన్నులు ఫ్యాక్టరీలకు సరఫరా చేయడం జరిగింది. ప్రతి రైతు పండించిన చివరి మామిడికాయ వరకు, ఆగస్టు సీజన్ వరకు సబ్సిడీ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. రైతులు వెంటవెంటనే కాయలు కోసి ఫ్యాక్టరీలకు తరలించడం కాకుండా అందరూ రైతులకు అవకాశం వచ్చేలా సహకరించాలని మామిడి రైతులకు జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



# పాఠశాల విలీనం విధానాన్ని విరమించుకోవాలి : తల్లిదండ్రులు విద్యార్థుల నిరసన

**దొరవారిసత్రం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో తలపెట్టిన పాఠశాల విలీనం విధానాన్ని అమలు చేయడం విరమిం చుకోవాలని విద్యార్థులు,తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. మంగళ వారం దొరవారిసత్రం ప్రాథమిక పాఠశాలను ఏకొల్లు పాఠశాలలో విలీనం చేసి దొరవారిసత్రం పాఠశాలను మూసి వేయనున్న సందర్భం గా పిల్లలు తల్లిదండ్రులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. దొర వారిసత్రం నుండి, ఏకొల్లు కు రెండు కిలోమీటర్లు మా పిల్లలు వెళ్లి విద్య కొనసాగించలేరని,ఏకొల్లు పాఠశాలకు మా గ్రామం నుంచి వెళ్లాలంటే రెండు కిలోమీటర్ల దూరం పంట పొలాలు వాగులు ఉన్నాయి,వేరే మార్గంలో పోవాలంటే జాతీయ రహదారిపై వెళ్లి అక్కడి నుంచి ఆర్ అండ్ బి రోడ్డుపైనే రెండు కిలోమీటర్లు వెళ్లాలని ఆ మార్గంలో వాహనాలు అధికంగా పోతూ వస్తూ ఉంటాయి పిల్లలు ఇబ్బంది పడతారని తల్లిదండ్రులు వాపోతున్నారు, అంతేకాకుండా పిల్లలు యొక్క తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్లి పిల్లలను పోషించు కుంటూ జీవనాధారం గడపాలి మేము పిల్లలను పాఠశాలకు తీసు కుపోయి వదిలి వస్తే కూలి పనులకు పోలేము కాబట్టి మేము కూలి పనులు అన్న మానుకోవాలి లేదా మా పిల్లల్ని డ్రాప్ అవుట్ చేయించాలి ఈ విషయంపై సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టి మా పాఠశాలను విలీనం చేయవద్దని తల్లిదండ్రులు పాఠశాల వద్ద నిరసన తెలుపుతూ,సోమవారం నాడు మెమోరాండంను విద్యాశాఖ అధికారి కృష్ణయ్యకు సమర్పించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మీరు ఇచ్చిన అర్జీని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు,పాఠశాల అందుబాటులో ఉండి బడికి వెళ్లే సౌకర్యం దూరం అయితే,మా పిల్లలందరూ బడి మానేసి డ్రాప్ అవుట్లుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని వాపోయారు.మా పిల్లలు విద్య కొనసాగించాలంటే,పాఠశాలను కూడా యధావిధిగా కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తల్లిదండ్రుల కోరారు.




# తల్లికి వందనం.. పేదల ఇంట ఆనందం

**– కుప్పం ఇంచార్జి పి.ఎస్. మునిరత్నం, కుప్పం నియోజకవర్గ టీడిపి మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ**



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం పథకం పేదల ఇంట ఆనందం నింపిందని ఏపిఎస్ ఆర్టిసి ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం పేర్కొన్నారు.కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తల్లికి వందనం కార్యక్రమాన్ని చారిత్రాత్మక నిర్ణయంగా కొనియాడారు. ఆర్టిసి వైస్ చైర్మన్ మునిరత్నం, కుప్పం నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు అనసూయ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సగౌరవంగా ఒక్క సంవత్సరం అద్భుతమైన పరిపాలన విజయం సాధించడం జరిగింది అని అన్నారు. నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ.. హామీల్లో అతి ముఖ్యమైన హామీ తల్లి వందనం సీఎం చంద్రబాబు నాయుడు భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ను మొదటి స్థానంలో తీసుకువెళ్లడానికి.. విద్య చాలా ముఖ్యమని తల్లికి రాష్ట్రంలో చదువుకుంటున్న ప్రతి ఒక్క పిల్లకి తల్లికి వందనం కింద సంవత్సరానికి రూ.15 వేలు అంటే తల్లి బ్యాంక్ అకౌంట్ లోకి రూ.13 వేలు నేరుగా వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు, సుగుణమ్మ, వసంతమ్మ, రేణుకా, యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గత వైకాపా ప్రభుత్వ వైఫల్యాలే ...

# నేటి మామిడి రైతుల దుస్థితికి కారణం

**– వైకాపా నాయకులే ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా కుట్రలు పన్నుతున్నారు**

**– ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గత వైకాపా ప్రభుత్వ నిర్వాకం వల్లే జిల్లాలో మామిడి రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని, ఇదే అదు నుగా ప్రభుత్వంపై బురద చల్లెందుకు వైకాపా నాయకులు కుట్రలు పన్నుతున్నారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ విమర్శించారు. మామిడి రైతులను కూటమి ప్రభుత్వం పట్టించు కోలేని, వ్యవసాయ శాఖ మంత్రి ఆదేశాలు అమలు కాలేదని చిత్తూరు వైకాపా నాయకుడు విజయానంద రెడ్డి చేసిన ఆరోపణలపై చిత్తూరు ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు. గత వైకాపా ప్రభుత్వం అడ్డదారులకు పోయి, మామిడి గుజ్జు పరిశ్రమల ఎక్స్ పోర్ట్ వ్యవహారాలను గాలికి వదిలేసారని ఆరోపించారు. ఎక్స్ పోర్ట్ సక్ర మంగా జరగకపోవడం వల్ల ప్రస్తుతం పరిశ్రమల వద్ద పల్ప్ భారీగా నిల్వలు పేరుకు పోయాయన్నారు. ఈ పరిస్థితుల్లో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మామిడి రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో కనీసం మద్దతు ధరలు రూ. 8గా ప్రకటించి, రూ.4 అదనంగా రాయితి ఇవ్వడం జరిగిందన్నారు.

# ఘనంగా కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ చైర్మన్ డా ఎన్.సునీల్ రాజ్ జన్మదిన వేడుకలు కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని కళాశాలలో పరిశోధన, సాంకేతికత ఆవిష్కరణల ద్వారా 'పరిశ్రమకు సిద్ధంగా ఉన్న' యువతను సృష్టించడం, వారు తమ కోర్సులు పూర్తి చేసిన తర్వాత ఉపాధి పొందగలగే విదంగా విద్యార్థులు ను తీర్చి దిద్దడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బి.సి. ఎన్ విద్యాసంస్థలో పనిచేయుచున్న సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ సామాజిక బాధ్యత, దయ అనేవి రెండు కూడా సమాజంలో శాంతి, సామరస్యం, అభివృద్ధికి దోహదపడతాయని, సామాజిక బాధ్యతను పాటించడం ద్వారా, మనం మంచి పౌరులుగా మారతామని, సమాజంలో సుఖశాంతులు నెలకొంటాయని, దయతో కూడిన ప్రవర్తనతో, మనం ఇతరుల జీవితాలను మెరుగుపరచవచ్చని, వారిని సంతోషపెట్టవచ్చు. ఈ రెండు లక్షణాలను అలవర్చుకోవడం ద్వారా, మనం మరింత సంతోషకరమైన మరియు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చునని తెలిపారు. డా ఎన్.సునీల్ రాజ్ తన జన్మదినాన్ని పునస్కరించుకొని విద్యార్థులతో కలసి కేక్ ను కట్ చేయడం జరిగింది. తన జన్మదినోత్సవాన్ని పునస్కరించు కొని నియోజకవర్గంలోని సుమారు 50 ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరంలో పదవ తరగతి(ఎస్ఎస్ సి) ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను డా ఎన్.సునీల్ రాజ్, బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్, సెక్రటరీ ఎన్. సాగర్‌రాజ్‌లు నగదు బహుమతి ప్రశంస పత్రం తో సత్కరించడం జరిగింది. శెట్టిపల్లి లోని విక్టరీ బోర్డింగ్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు భోజనం వితరణ చేయడం జరిగింది. తన జన్మదినోత్సవాన్ని పునస్కరించికొని బి.సి.ఎన్ విద్యా సంస్థలో విద్యను అభ్యసిస్తున్న 1606 మంది విద్యార్థులకు ప్రతి ఒక్కరికి లక్ష రూపాయల వంతున 16 .06 కోట్ల గ్రూప్ ఇన్సూరెన్స్ ప్రకటించారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డా . ఏస్. సుధాకర బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్.భాస్కరన్, ఆర్ డి డైరెక్టర్ డా. జీ.ఎన్. కోదండరామయ్య ,లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డా మహేష్ ,ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ జగదీశ్ బాబు, లయన్స్ క్లబ్ సభ్యులు, విభాగాధిపతులు, కుప్పం నియోజకవర్గం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# అర్బన్ మండలం సర్వేర్‌గా రమేష్ బాబు



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ మండలం సర్వేర్‌గా రమేష్ బాబు బాధ్యతలు చేపట్టారు. రామచంద్రపురం మండలం నుండి బదిలీ పైన ఇక్కడికి రావడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి అర్బన్ మండల కార్యాలయంలో ఆయన రిపోర్ట్ చేయడం జరిగింది.

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు వెదురుకుప్పం తహసిల్దారు బాబు అన్నారు. మంగళవారం దేవర గుడిపల్లి సిజి ఎఫ్ ఎస్ ప్రభుత్వ భూమికి సంబంధించిన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో వీఆర్వోలు, ఏఎస్ఐ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వయంభు శ్రీ వైష్ణవి దేవి విశేష పూజలు



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో మంగళవారం సందర్భంగా ఉదయాన్నే పంచామృత అభిషేకం అనంతరం రంగురంగు పూల అలంకారంలో అమ్మవారి దర్శనాన్ని భక్తులకు అర్చకురాలు శ్రావణి కల్పించారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకుని ముక్కులు తీర్చుకున్నారు.అనంతరం ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఉభయదారులు కాటిపేరికి చెందిన అనంత కుమార్ సతీమణి వరలక్ష్మి పాల్గొన్నారు.

# బంగారమ్మ ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు ,తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అతిసార నివారణకు కృషి చేద్దాం



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** అతిసార వ్యాధి నివారణకు కృషి చేద్దామని మండల వైద్యాధికారి పవన్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నివారణ పై ర్యాలీ పలువురికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ ప్రసంగిస్తూ ఈగలు వాలిన ఆహారం తీసుకోవడం వల్ల కలుషితమై వాంతులు వీరేచనాలు కలుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 16 నుంచి 31 తేదీ వరకు మండల వ్యాప్తంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓఆర్ఎస్ ద్రావణం చేసుకునే విధానాన్ని వివరించారు. బాగా కడిగిన తర్వాతనే పండ్లు కూరగాయలు ఉపయోగించాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం ఆహార నియమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు బహుద్దీన్, జమున ,ఎం ఎల్ హెచ్ పి లు ,ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో పూర్తిగా విఫలమైంది



పలమనేరు మేజర్ న్యూస్: ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని స్థానిక వైసీపీ కార్యాలయం వద్ద రూరల్ నాయకులతో కలిసి పుస్తకమును విడుదల చేశారు. అనంతరం పలమనేరు రూరల్ మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ బాలాజీ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం 15వేలు ఇవ్వవలసినది కానీ 13వేలు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా 2024 - 25 సంవత్సరానికా 2025- 26 సంవత్సరానికా తల్లికి వందనం పథకం డబ్బులు వేయడం తెలపాలన్నారు. నిరుద్యోగ భృతి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఎప్పుడు ఇస్తారో తెలపాలన్నారు. ఈ ప్రభుత్వం వచ్చినప్పటినుండి దౌర్జన్యాలు, అరాచకాల తోనే పాలన సాగిస్తున్నారన్నారు. జగన్ అంటే నమ్మకం అని తెలిపారు. అనంతరం జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లికా రంగనాథం, జగన్మోహన్ రెడ్డి, ఆది శేఖర్, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లులు కష్టాలు తీర్చేవాడు చంద్రన్న : తెలుగుదేశం బిసి విభాగం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** చాలీ చాలని ఆదాయంతో కుటుంబ పోషణ కోసం కష్టాలు పడుతూ, తమ పిల్లలు చదువులు కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తల్లులు కష్టాలు తీర్చే వాడు మన చంద్రన్న అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. గత ఎన్నికలు సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన తల్లికి వందనం హామీని నెరవేరుస్తూ ఈ నెల పన్నెండవ తేదీన డబ్బులు పిల్లల తల్లుల ఖాతాలోకి జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని, కృతజ్ఞతగా స్థానిక 18 వార్డు, పూసల వీధిలో గల లబ్దిదారులు ఇంటి వద్ద సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో మహిళలే మహారాణులు అని, రాష్ట్రంలో ఉన్న తల్లులు ఖాతాల్లో తల్లికి వందనం పథకం కింద ఒకే రోజు రూ.10 వేల కోట్లు జమ చేసి ఎన్డీయే కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని కొనియాడారు. తల్లికి వందనం పిల్లలు చదువులకు ఇంధనంగా ఉపయోగ పడటంతో తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నారని, నలుగురు పిల్లలు ఉన్న షేక్ ఆశ అనే తల్లి ఖాతాలో ఒక్కో పిల్లవాడికి 13,000 చొప్పున తన నలుగురు పిల్లలకు సంబంధించిన 52,000 జమ అయ్యింది అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమ పిల్లలు విద్యాభ్యాసంకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తమలాంటి పేద, మధ్యతరగతి కుటుంబాలు వారికి అండగా నిలిచి, తమ కుటుంబంలో చదువుకుంటున్న ప్రతీ పిల్లవాడికి పదమూడు వేల రూపాయలు తల్లికి వందనం పేరుతో తమకు అందించిన చంద్రబాబు నాయుడు కి, పవన్ కళ్యాణ్ కి, నారా లోకేష్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, రాష్ట్రంలో గల తల్లుల ఆశీస్సులు ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి చిరస్థాయిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పురపాలక సంఘం 18 వ వార్డు మాజీ కౌన్సిలర్లు డా.నివేదిత మోరె, షేక్ మహబూబ్ భాషా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మునిరాజా యాదవ్,వజ్రం కిషోర్,సయ్యద్ చాంద్ భాషా, కోట చంద్రశేఖర్, బీమాల భాస్కర్, మణి, మురళీ నాయుడు,మహ్మద్ రఫీ,నూర్ మొహమ్మద్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# అత్తను హత్య చేసిన కేసులో అల్లుడు అరెస్ట్

**పుత్తూరు, మేజర్ న్యూస్:** అత్తను హత్య చేసిన కేసులో అల్లుడిని అరెస్ట్ చేశామని సిఐ సురేంద్ర నాయుడు తెలిపారు. సిఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పుత్తూరు మండలంలోని కళ్యాణపురం ఎస్టి కాలనీకి చెందిన నరసమ్మ కుమార్తె భర్త చంద్రగిరి నియోజకవర్గంలోని చందమామల పల్లి యానాది కాలానీకి చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు మోహన్ మద్యంకు బానిసై తరచూ తన భార్యను చిత్ర హింసల గురి చేసేవాడని తెలిపారు. దీంతో మోహన్ భార్య భార్యాభర్తల మధ్య ఘర్షణ జరిగినప్పుడల్లా ఆమె వారి పుట్టింటికి వెళ్ళేదన్నారు. ఈ క్రమంలో ఇటీవల వారిరువురి మధ్య వివాదం చోటుచేసుకోవడం తో మోహన్ భార్య వారి పుట్టింటికి వెళ్ళిందన్నారు.ఈనెల నాల్గవ తేదీ సాయంత్రం మోహన్ తన భార్యను కాపురానికి పంపాలని తన అత్త చెంచయ్య భార్య నరసమ్మ (53)ను కోరాడన్నారు. దీంతో ఇరువురి మధ్య వాదోపవాదనలు చోటుచేసుకుని కోపంతో అత్తను కర్రతో కొట్టడం కింద పడిపోగా స్థానికులు, బంధువులు ఆమెను చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఈనెల మృతిచెందినట్లు సిఐ తెలిపారు. హత్య చేసి మోహన్ పరారయాడని తెలిపారు. అయితే తమ సిబ్బంది పరారీలో వున్న మోహన్ ఈనెల 17వ తేదీ మోహన్ ను తడుకు బస్టాప్ వద్ద అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు సిఐ సురేంద్ర నాయుడు తెలిపారు.

# కళాశాల మ్యాగజైన్ ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళ వారం కళాశాల మ్యాగజైన్ ఆవిష్కరణ సభ జరిగింది.ఈ సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్. తిరుమల నారాయణమ్మ మాట్లాడుతూ.. విద్యార్థినులు మరియు అధ్యాపకులలోని సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీయటానికి ప్రతి సంవత్సరం కళాశాల మ్యాగజైన్ ను తయారు చేస్తున్నామని అన్నారు. ఇందులో వివిధ రకాల వ్యాసాలు, కథలు,సామాజిక అంశాలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు.విద్యార్థి దశ నుంచే రచనలు చేయటాన్ని అలవాటు చేయటం ఈ మ్యాగజైన్ ఉద్దేశం అన్నారు.మ్యాగజైన్ కో-ఆర్డినేటర్ తెలుగు విభాగాధిపతి డాక్టర్.వి.కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థినిలు తమ ఆలోచనలను కవితలు,వ్యాసాల వంటి ప్రక్రియల్లో రాయటాన్ని అలవాటు చేయడం లక్ష్యంగా మ్యాగజైన్ రూపకల్పన సాగుతోందన్నారు.రచనా శక్తిని పెంచుకోవటం వలన విద్యార్థినిలు భవిష్యత్తులో కవులు రచయిత్రులుగా పేరు తెచ్చుకుంటారన్నారు. మ్యాగజైన్ సభ్యురాలు డాక్టర్.సునీత మాట్లాడుతూ మ్యాగజైన్లోని విషయాలను చదవటం వల్ల విద్యార్థినులలో పఠనా శక్తి వృద్ధి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మ్యాగజైన్ కమిటీ సభ్యులు డాక్టర్ శోభ,సుధాకర్,సైకాలజీ విభాగాధిపతి డాక్టర్.భద్రమణి స్టూడెంట్ కౌన్సిల్ ఇన్చార్జి డాక్టర్.జ్యోతి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# ఏడాది పాలనలో ఐదు కోట్ల ఆంధ్రులకు వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం

**తడ, మేజర్ న్యూస్:** జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే కిలివేడు సంజీవయ్య సూచనలతో మంగళవారం తడ మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మరియు తడ సర్పంచ్ కె ఆర్ముగం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో తడ పున్నమి రెస్టారెంట్ నందు సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ప్రజలను వంచిస్తూనే ఉందనిఎన్నికల సమయంలో అధికారమే లక్ష్యంగా హామీలు గుప్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలన లో 5 కోట్ల మంది ఆంధ్రులను వెన్నుపోటు పొడి చిందని తడ మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు, తడ సర్పంచ్ కెలవి ఆర్ముగం కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలతోసహా పలు హామీలు ప్రకటించి నేడు వాటిని అమలు చేయకుండా ప్రజలను నయవంచనకు గురి చేస్తోందని మండిపడ్డారు. కూటమి ప్రభు త్వానికి పేదప్రజలంటే లెక్కలేనితనమని, పేదల ను చిన్నచూపు చూడడం దుర్మార్గమని పేర్కొన్నా రు. మూడు రాజకీయ పార్టీలు కలిసికట్టుగా కూటమి పేరిట పోటీచేసి గెలిచిన సందర్భంలో ఏడాది ప్రభుత్వ పాలనపై మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయం వ్యవస్థ గురించి పక్క రాష్ట్రాల కూడా చాలా బాగున్నాయని అన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు అధికంగా పెంచి ప్రజలపై భారం మోపారని అన్నారు. ఈ కార్యక్రమంలో తడ సర్పంచ్ శశి, మాంబటు సర్పంచ్ రమణయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఆర్ కె సుందర్ రెడ్డి, పూడి సర్పంచ్ పరమేశ్వర్ రెడ్డి, బీవీ పాలెం సర్పంచ్ ప్రకాష్, నందా రెడ్డి రమేష్, ఎం రమేష్, జయకుమార్, సిహెచ్ సుధాకర్, తిరుమల, రాజకుమార్, శివ, చంద్రశేఖర్ రెడ్డి, గురుస్వామి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మనసామిరెడ్డి, గోకుల్, జెడి రాజు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# మామిడి రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

(మొదటిపేజీ తరువాయి)

నుంచి పార్లే, కోకోకోలా, పెప్సీ కంపెనీ వాళ్లు ఎక్కువగా కొనుగోలు చేశారని తెలిపారు. దాని కారణంగా గత రెండు సీజన్ లోను గుజ్జు నిల్వాలు అలాగే ఉండిపోయాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయిలో ప్రజా ప్రతినిధులు అధికారులు గుజ్జు పరిశ్రమలు ,రైతులు, రైతు సంఘాల నేతలతో సమావేశం నిర్వహించి సమస్యలు తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. మామిడి గుజ్జు పరిశ్రమలు తీసుకున్న లోన్లకు సంబంధించిన వడ్డీల విషయంలో ప్రత్యేక కార్యాచరణం చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులు ఎక్కడ కూడా నష్టపోకుండా రైతులకు న్యాయం జరిగేలా మద్దతు ధర కిలోకి 12 రూపాయల కొనుగోలుతో తోతాపూరిని కొనుగోలు చేయలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రాసెసింగ్ యూనిట్ వారు రైతులకు చెల్లించాల్సిన ధర 8 రూపాయలు, 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రైతులకు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎక్కడ కూడా నష్టపోకుండా ప్రతి రైతు చివరి పంట వరకు అందరినీ ప్రభుత్వము ఆదుకుంటుందని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కూడా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ని రైతులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేయడం జరిగిందని ఎక్కడ కూడా ప్రాసెస్ యూనిట్ వారు రైతులను ఇబ్బంది పెట్టడం జరగకూడదని వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గడిచిన వారం నుంచి తిరుపతి జిల్లాలో రోజుకు 2 వేల మెట్రిక్ టన్నులు మనం రీచ్ అవుతున్నాము అని ఈరోజుతో కలిపి 16 వేల మెట్రిక్ టన్నులు ప్రోసెస్ చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 27 కలెక్షన్ల ర్యాంపులు మరియు రెండు వ్యవసాయం మార్కెట్ యార్డులు సేకరణలో ఉన్నాయని తెలిపారు. ప్రతి ప్రాసెసింగ్ యూనిట్ ర్యాంప్ మార్కెట్ యార్డ్ వద్ద సేకరణ పర్యవేక్షించడానికి సంబంధిత అధికారులు ఉన్నారని తెలిపారు. రైతులు ఎలాంటి తొందరపాటు లేకుండా పంట కోత కోయవద్దని అలాగే మామిడి పక్వానికి వచ్చిన తరువాత కోయాలని తెలిపారు. చివరి కేజీ వరకు ప్రభుత్వము ప్రతి రైతుకి నాలుగు రూపాయల సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతులు మండీలు, ట్రేడర్స్ గుజ్జు పరిశ్ర మల దగ్గరికి తొందరపడి వెళ్ళ వద్దని దిగుబడు రాకముందే కోత కోయొద్దని తెలిపారు. జిల్లాలోని మామిడి రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న క్రింది హెల్ప్‌లైన్ కు కాల్ చేసి తెలుసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ తెలిపారు. హెల్ప్ లైన్ నెంబర్ 0877 2236007 ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయ అధికారి ప్రసాద్, ఉద్యన శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కుప్పం మహిళ శిరీషకు

# ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో పరామర్శ

**రూ.5లక్షల ఆర్థిక సాయం ప్రకటన... పిల్లల చదువుకు హామీ**

**అన్ని విధాలా అండగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని సీఎం భరోసా**

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని నారాయణపురం గ్రామంలో అప్పు తీర్చలేదని చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించిన ఘటనలో బాధితురాలు శిరీషతో సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఫోన్‌లో మాట్లాడి శిరీషను పరామర్శించి, ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎప్పుడైనా వారి నుంచి వేధింపులు ఎదురయ్యాయా అని అడిగారు. పలు సందర్భాల్లో తమను ఇబ్బంది పెట్టారని ఆమె చెప్పారు. ఈ ఘటనలో పిల్లలు, తాను భయపడుతున్నామని ముఖ్యమంత్రికి బాధితురాలు గోడు వెళ్లబోసుకుంది. ఇటువంటి ఘటన దురదృష్ణకరమని, ఇలాంటి వాటిని సహించే ప్రసక్తే లేదని సిఎం స్పష్టం చేశారు. మానవత్వం లేకుండా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చానని సీఎం అన్నారు. శిరీష పిల్లలు ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. వారిని బాగా చదివించాని సూచించారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. అప్పుల బాధ, ఆర్థిక ఇబ్బందులతో బిడ్డలను చదివించుకోవడానికి ఇబ్బంది పడుతున్న శిరీష పరిస్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి అప్పటిక ప్పుడు ఆమెకు రూ.5లక్షల ఆర్థిక సాయం ప్రక టించారు. ముగ్గురు పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని శిరీషకు ఫోన్‌లో సిఎం హామీ ఇచ్చారు. ఘటన, తదనంతర పరిణామాలపై తనకు నివేదిక ఇవ్వాలని, బాధిత కుటుంబానికి అందుబాటులో ఉండి అవసరమైన సాయం పూర్తిగా అందేలా చూడాలని సియం అధికారులను ఆదేశించారు.



# చెవిరెడ్డి శ్రీలంకకు ఎందుకు బయలుదేరారు..?

**బెంగళూరు విమానాశ్రయంలో చెవిరెడ్డిని భద్రత సిబ్బంది ఎందుకు అడ్డుకున్నారు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీలంకకు వెళ్లాలని భావించిన వైసీపీ నేత, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో భద్రతా సిబ్బంది మంగళవారం అడ్డుకున్నారు. విమానాశ్రయానికి చేరుకోగానే ఇమిగ్రేషన్ అధికారులు అభ్యంతరం చెప్పారని తెలిసింది. చెవిరెడ్డి పై ఇప్పటికే లుక్ ఔట్ నోటీసులు జారీ చేయడం వల్ల ఆయనను విదేశీ ప్రయాణానికి హర్వుడు కాదని బెంగళూరు విమానాశ్రయం సిబ్బంది అనుమతించలేదని తెలుస్తోంది. చిత్తూరు జిల్లా చంద్రగిరి అసెంబ్లీ స్థానం నుంచి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వైసిపి అధికారంలో ఉండగా ఆయన ప్రభుత్వ విప్‌గా కూడా సేవలందించారు. వైసిపి అధినేత, మాజీ సీఎం వైఎస్. జగన్ ఆంతరంగిక వ్యవహారాల్లో చెవిరెడ్డి కూడా ఒకరు. 2024 ఎన్నికల్లో ఆయన ఒంగోలు పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసిన చెవిరెడ్డి ఓటమి చెందారు. కాగా వైసీపీ అధికారంలో ఉండగా జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో అవకతవకలు, కుంభకోణాలపై టిడిపి కూటమి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. అందులో భాగంగా, రాష్ట్రంలో జరిగిన లిక్కర్ స్కామ్‌లో ఇప్పటికే. ఏ వన్‌గా ఉన్న రాజ్ కసిరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ రెడ్డి, వైఎస్. జగన్ సీఎంగా ఉన్నప్పుడు ఓఎస్డీగా పనిచేసిన కృష్ణ మోహన్ రెడ్డి, ఈ ఆర్థిక వ్యవహారాలు చూసే బాలాజీ గోవిందప్పను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వారిని సిట్ అధికారులు కూడా విచారణ చేస్తున్నారు. లిక్కర్ స్కామ్‌లో దర్యాప్తు ఇప్పటికే ముమ్మరం చేశారు. ఈ కేసుతో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఉన్న సంబంధాలపై ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు దృష్టి సారించారు. అందులో భాగంగా చెవిరెడ్డి గన్మెన్ మదన్ రెడ్డిని విచారణ చేసిన విషయం తెలిసిందే.



దీనిపై చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇటీవల తిరుపతిలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన స్పందించారు. లిక్కర్ స్కామ్‌లో నన్ను అనవసరంగా ఇరికించాలని చూస్తున్నారని. దీనికి నేను భయపడను అని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వ్యాఖ్యానించారు. నా పిఏలు, గన్మెన్లు, నాఅనుచరులను విచారణ పేరుతో వేధించకండి. మీరు పెడుతున్నవి తప్పుడు కేసులు అని నాకు తెలుసు. నేను అందుబాటులో ఉంటాను నన్ను అరెస్టు చేసుకోండి అని చెవిరెడ్డి ఆవేదనతో కూడిన స్వరంతో మొదటిసారి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసిపి నాయకులను కేసులతో వేధిస్తోందని కూడా ఆయన ఆరోపించారు. ఆ తర్వాత కూడా ఆయన ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలో పర్యటనకు వెళ్లారు. ఇటీవల మార్కాపురంలో వైయస్ జగన్ పర్యటన సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాలపై వైసిపి కార్యకర్తలను అరెస్టు చేయడంపై తీవ్రస్థాయిలో రెచ్చిపోయారు. మహిళను చెట్టుకు కట్టేసి కొడతారా రక్షణ అంటే ఇదేనా పోలీసులు అరెస్ట్ చేసిన కార్యక్రమం పరామర్శించడానికి వెళ్లి, అక్కడ సీఐతో తీవ్రస్థాయిలో వాగ్వాదానికి కూడా దిగారు. ఇదిలా ఉండగా శ్రీలంక వెళ్లడానికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బెంగళూరు కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఇమిగ్రేషన్ అధికారులు ఆయన పాస్‌పోర్ట్ను పరిశీలించి, విమానం ఎక్కకుండా అడ్డుకున్నట్లు సమాచారం అందింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి ఉండడానికి చూపించి, ప్రయాణానికి అనుమతించలేదు. తల్లికి వందనంలో' కరెంట్' కష్టం..గతంలో చెవిరెడ్డి కొడుకు రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి కొడుకు మోహిత్ రెడ్డిని కూడా బెంగళూరు పోలీసులు ఇదేవిధంగా అడ్డుకున్నారు. 2024 ఎన్నికల్లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కొడుకు మోహిత్ రెడ్డి చంద్రగిరి అసెంబ్లీ స్థానం నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వద్ద తన ప్రత్యర్థి, టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన పులివర్తి నాని పై (ప్రస్తుత ఎమ్మెల్యే) దాడి జరిగింది. కర్రలు రాడ్లతో విధ్వంసం సృష్టించారు. మోహిత్ రెడ్డి ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద ఉండగానే జరిగిన ఈ సంఘటన సంచలనం సృష్టించింది. తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయం వద్ద జరిగిన ఈ సంఘటన నేపథ్యంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పై కేసు నమోదు అయింది. కాగా ఆయన, దుబాయ్ వెళ్లడానికి బెంగళూరు కెంపెగౌడ విమానాశ్రయానికి చేరుకోగానే భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. అప్పటికే లుక్ అవుట్ నోటీసులు జారీ అయి ఉన్న నేపథ్యంలో మోహిత్ రెడ్డిని అడ్డుకొని, ఆంధ్ర పోలీసులకు సమాచారం అందించారు. దీంతో తిరుపతి నుంచి వెళ్లిన అధికారుల బృందం మోహిత్ రెడ్డిని అదుపులోకి తీసుకుంది. మరుసటి రోజు ఆయనను తిరుపతి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వచ్చారు. ఒకరోజు మొత్తం హై డ్రామా నడిచింది. చివరికి 141 నోటీసు జారీ చేసిన తిరుపతి పోలీసు అధికారులు మోహిత్ రెడ్డిని వదిలివేయడంతో అక్కడితో రాజకీయ వాతావరణం చల్లబడింది.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## ఏపీ లిక్కర్ స్కాంలో.. చెవిరెడ్డి పేరు చెప్పాలని చిత్ర హింసలు

- తప్పుడు సాక్ష్యాల కోసం ఒక్కొక్కరికీ టార్చర్ చూపుతున్న సిట్
-గతంలో గన్ మెన్‌లుగా పనిచేసిన వారిని చితక బాదిన సిట్ అధికారులు
- సిట్ అధికారులు కొట్టడంతో ఆసుపత్రిల పాలైన హెడ్ కానిస్టేబుల్ మదన్
- సిట్ అధికారులు చిత్రవద్ధ చేశారని డీజీపీకి స్వయంగా లేఖ రాసిన హెడ్ కానిస్టేబుల్
- సిట్ అధికారులు తీవ్రంగా కొట్టడంపై ఏపీ హైకోర్టులో పిల్ దాఖలు
- సిట్ అధికారుల వేదింపులు, చిత్రవధపై నేడు హైకోర్టులో విచారణ



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** ఏపీ లిక్కర్ స్కాంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేరు చెప్పాలని ఆయనతో పాటు తిరిగిన వారిని, సన్నిహితంగా మెలిగిన వారిని సిట్ అధికారులు చిత్ర హింసలకు గురి చేస్తున్నార. చెవిరెడ్డి వెంట తిరిగిన వారిని ఒక్కొక్కరినీ పట్టుకుని చిత్రవధకు గురిచేస్తున్నారు. పోలీసులని కూడా చూడకుండా గతంలో గన్ మెన్ లుగా పనిచేసిన వారిపై థార్డ డిగ్రీ ప్రయోగించారు. బలవంతంగా చెవిరెడ్డికి లిక్కర్ స్కాంలో భాగమున్నట్లు చెప్పాలని నరకం చూపించారు. తప్పుడు స్టేట్‌మెంట్లు, ముందే తయారు చేసిన స్క్రిప్టులు వారిచేత చదివించి వీడియో రికార్డులు చేశారు. సిట్ కార్యాలయంలో కాకుండా రహస్య ప్రదేశాలకు తరలించి టార్చర్ చేశారు. గతంలో చెవిరెడ్డికి గన్‌మెన్‌లుగా పనిచేసిన వారిని లాఠీలతో కుళ్లబొడిచి గాయాలపాలు చేయడంతో వారు ఆసుపత్రిలో చేరారు.

**మొన్న గిరి.. నిన్న మదన్.. ఆపై వెంకటేష్.. చివరగా బాలాజీ..**

చెవిరెడ్డికి అంగరక్షకులుగా.. అత్యంత సన్నిహితులుగా మెలిగిన వారిని బలంవంతగా అరెస్టు చేసిన సిట్ అధికారులు రోజుల తరబడి తమ అదుపులో పెట్టుకుని చిత్రవధ చేస్తున్నారు. మొదటగా గన్‌మెన్ గిరిని పట్టుకుని తీవ్రంగా కొట్టి భయపెట్టి స్టేట్‌మెంట్ తీసుకున్నారు. ఆ తరువాత మరో గన్‌మెన్ మదన్‌ను విచారణకు పిలిపించి నరకం చూపారు.. విచక్షణా రహితంగా కొట్టి శారీరకంగా, మానసికంగా చిత్రవధకు గురిచేశారు. అలాగే చెవిరెడ్డికి సన్నిహితులైన వెంకటేష్‌నాయుడు, అతని కుటుంబీకులను వేదింపులకు గురిచేసి టార్చర్ పెట్టారు. చివరగా బాలాజీ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని ఐదు రోజుల పాటు నరకం చూపారు. వీరందరి నుంచి సిట్ అధికారులు కోరుకున్నది ఒక్కటే.. అదేమంటే.. చెవిరెడ్డికి ఏపీ లిక్కర్ స్కాంతో సంబంధం వుందని చెప్పాలని ఒత్తి చేయడం. బలవంతపు స్టేట్‌మెంట్‌లు, వీడియోరికార్డులు చేసుకున్న సిట్ అధికారులు పట్టుబడిన వారందరిపైనా థార్డ్ డిగ్రీ ప్రయోగించడం విశేషం. సిట్ అధికారుల దెబ్బలకు తీవ్రంగా గాయపడిన ఓ గన్‌మెన్ మదన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటమే నిలువెత్తు సాక్షం. ఎవ్వరి కళ్లలో ఆనందం చూడటానికి సిట్ అధికారులు ఇదంతా చేస్తున్నారో తెలియదు కానీ సామాన్యులు, చిన్న, చిన్న ఉద్యోగులు వారి కుటుంబాలు మానసిక వేదనకు గురవుతున్నాయి. సిట్ అధికారుల వల్ల బాధింపబడిన వారితో పాటు ఆ కుటుంబాలు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు.

**ఏపీ డీజీపికి హెడ్ కానిస్టేబుల్ మదన్ లేఖ**

ఏపీ డీజీపీకి హెడ్ కానిస్టేబుల్ మదన్ స్వయంగా లేఖ రాశారు. తనను సిట్ అధికారులు తప్పుడు సాక్ష్యం చెప్పాలని ఒత్తిడి చేసి చిత్ర వధకు గురిచేశారని, పోలీసు యూనిఫాం వేసుకుని వున్నా సరే.. తనను పిడి గుద్దులతో శారీరకంగా, మానసికంగా హింసకు గురిచేశారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఎప్పుడు వచ్చినా యూనిఫాం తీసి తమ వద్దకు రావాలని, తాను యూనిఫాంతో వచ్చినందుకు బండ బూతులు తిట్టి కొట్టారని స్వయంగా హెడ్ కానిస్టేబుల్ మదన్ రాసిన లేఖలో డీజీపీకి వివరించారు. తాను మరోసారి సిట్ అధికారుల వద్దకు వెళ్లాల్సి వస్తే ఒంటరిగా వెళ్లనని, ఒక వేళ వెళ్లాల్సి వచ్చినా తనను కొట్టకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆ లేఖలో ప్రాదేయపడ్డారు.

**హైకోర్టులో పిల్ దాఖలు**

గన్ మెన్ మదన్ ను సిట్ అధికారులు విచక్షణా రహితంగా కొట్టడంతో గత ఆరు రోజులుగా వియవాడలోని ఓ ఆసుపత్రలో చికిత్స పొందుతున్నారు. చెవిరెడ్డికి లిక్కర్ స్కాంతో సంబంధం వుందని తప్పుడు స్టేట్ మెంట్ ఇవ్వాలని సిట్ అధికారులు తనను తీవ్రంగా కొట్టి గాయపరిచారని హెడ్ కానిస్టేబుల్ మదన్ స్వయంగా ఏపీ డీజీపీకి స్వయంగా లేఖ కూడా రాశారు హెడ్ కానిస్టేబుల్ మదన్. అంతేకాదు దీనిపై హైకోర్టులో మదన్ కుటుంబీకులు పిల్ దాఖలు చేయడంతో నేడు విచారణకు ఆదేశించింది ధర్మాసనం. విచారణ సమయంలో సిట్ అధికారులచే గాయపడ్డ మదన్ న్యాయమూర్తి ముందు హాజరై తనను ఏ విధంగా కొట్టారు, ఏఏ రకంగా హిసించారు అన్న వివరాలను తెలియపరచనున్నారు.



## 207 మందికి టిడిఆర్ బాండ్లు పంపిణీ చేశాం : కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని మాస్టర్ ప్లాన్ రోడ్లలో స్థలాలు కోల్పోయిన 207 మందికి టిడిఆర్ బాండ్లను పంపిణీ చేశామని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. మాస్టర్ ప్లాన్ రోడ్లలో స్థలాలు కోల్పోయిన లబ్ధిదారులకు మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ టిడిఆర్ బాండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్లు ఏర్పాటులో స్థలాలు కోల్పోయిన వారికి పారదర్శకంగా బాండ్లు పంపిణీ చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని అన్నారు. ఇందులో అందరి దరఖాస్తులు పరిశీలించి ఆన్లైన్ చేశామని అన్నారు. పలు మార్లు టిడిఆర్ కమిటీ సభ్యులు ఆన్లైన్ ద్వారా సమావేశమై అన్ని పత్రాలు సక్రమంగా ఉన్న వారిని గుర్తించామని అన్నారు. ఈ ప్రక్రియలో ఇప్పటి వరకు 207 మందికి టిడిఆర్ బాండ్లు పంపిణీ చేశామని అన్నారు. కాగా మంగళవారం ఆన్లైన్ ద్వారా నిర్వహించిన కమిటీ సమావేశంతో పాటు 187 మందిని ఎంపిక చేశామని అన్నారు. వీరందరూ గిఫ్ట్ డీడ్ ఇచ్చిన వెంటనే టిడిఆర్ బాండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో డిసిపి మహాపాత్ర, ఏసిపి లు బాలాజి, మూర్తి, ప్లానింగ్ సెక్రటరీ లు పాల్గొన్నారు.

## మోసానికి అంబాసిడర్ చంద్రబాబు

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** మోసానికి అంబాసిడర్ సీఎం చంద్రబాబు నాయుడు కొనసాగుతున్నారని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి ఆరోపించారు. వారు మంగళవారం చిచ్చిలివారి పల్లిలో జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసం అనే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి సీఎం కుర్చీ ఎక్కారని గుర్తు చేశారు. చంద్రబాబు ఎన్నికల్లో తప్పుడు హామీలను ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించడం ఆయన నైజం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినా ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగంతో వైఎస్సార్సీపీ నాయకులను వేధించడం తప్ప, వేరే పని చేయడం లేదని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టిన భయపడే ప్రసక్తి లేదన్నారు. అయితే వెన్నెల కొద్ది రోజులు, మబ్బు కొద్ది రోజులు ఉంటుందని అది కూటమి నాయకులకు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి సలీం బాషా, వైస్ ఎంపీపీ విజయశేఖర్, సర్పంచ్ నాగిరెడ్డి, జిల్లా కార్యదర్శి కోటా వెంకటరమణ, మండల కన్వీనర్ కరీముల్లా, వైఎస్సార్సీపీ నాయకులు అల్లాబక్షు, శ్రీనాథ నాయుడు, బాలాజీ, మహబూబ్ బాషా, ప్రేమానందం, రాజాసాహేబ్, సురేంద్ర నాయుడు, హరికృష్ణా రెడ్డి, రవీంద్ర నాథ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బావాజాన్, వెంకట రత్నం, హరి, గురు తదితరులు పాల్గొన్నారు.



## మామిడి రైతుల కన్నీళ్లు కూటమి ప్రభుత్వానికి కనబడలేదా



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** గిట్టుబాటు ధర లేక రైతులు రోడ్లపైనే అగచాట్లు పడుతుంటే ప్రభుత్వ చర్యలు ఎక్కడ వ్యవసాయ మంత్రి జిల్లా పర్యటనకు వచ్చి ఎనిమిది రూపాయలు కొనుగోలు చేయాలన్న ఎక్కడ అమలు కానీ వైనం రైతులకు గిట్టుబాటు ధర కల్పించి మేలు చేయకపోతే ఉద్యమాలు చేపడతాం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మి మామిడి రైతుల ఆవేదన, బాధలు రోజురోజుకు తీవ్రతరమైపోతున్నాయి, మామిడి రైతుల కన్నీళ్లు కూటమి ప్రభుత్వం అసలు పట్టించుకోలేదని గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కృపా లక్ష్మీ మండిపడ్డారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో రైతులు రాష్ట్ర కష్టాలు పడుతున్నారని, సంవత్సరం కాలం పాటు కష్టం శ్రమించి అప్పుచేసి పెట్టుబడి పెట్టి మామిడి పంట చేతికి వచ్చే సమయానికి గిట్టుబాటు ధర లేక కొనుగోలు చేసేవారు లేక అన్నదాత కన్నీరు పెడుతున్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ మండల కేంద్రంలో జైన్ గుజ్జు పరిశ్రమ వద్ద దాదాపు మూడు కిలోమీటర్ల మేర రైతులు మామిడికాయలతో ట్రాక్టర్లలో నాలుగు రోజులుగా వేచి చూస్తున్నా ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రభుత్వాలు కనీస స్పందన లేదు. తిండి నీరు లేక రోడ్లపై ఇబ్బందులు పడుతున్న రైతు తీవ్రఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## సెక్షన్ 164 బిఎన్ఎస్ఎస్ సక్రమ అమలుకై అభ్యర్థన

**తిరుపతి, రూరల్ మేజర్ న్యూస్:** తిరుపతి అర్బన్ మండలం అక్కారం పల్లి గ్రామ లెక్క ధాఖల సర్వే నంబర్ 11/2బి2 లో 12 అన్నర సెంట్లు భూమి రుద్రరాజు సంపూర్ణమ్మ పేరున 1981 లో డాక్యుమెంట్ నెంబర్ 1287/81 గా రిజిస్టర్ కాబడి తన స్వాధీన అనుభవంలో ఉన్న నాలుగున్నర కోట్ల పైగా విలువ కలిగిన స్థలాన్ని ఇటీవల స్థానిక ఎమ్మెల్యే అనుచరులు వెంకటరత్నం విజయ్ లతోపాటు సి కే లీనా వినోలియా, జాన్ డబ్ల్యు పాలస్తీన్, హేమా హేప్సిబా, జూలీ హెలినా సిబియా మరో 20 మంది పైగా దౌర్జన్యంగా తాను నివాసం ఉంటున్న స్థలంలో ప్రవేశించే ప్రయత్నం చేయగా తనకు జరిగిన అన్యాయాన్ని కలెక్టర్ ని కలిసి అర్బన్ ఎమ్మార్వో ద్వారా ఆ స్థలంలో ఎవరు ప్రవేశించకుండా సెక్షన్ 164 బి ఎన్ ఎస్ ఎస్ ను ఈనెల నాలుగో తారీఖు విధించారు. దీని సక్రమ అమలకు పోలీసులు రెవెన్యూ అధికారులు సహకరించకపోగా మళ్లీ కలెక్టర్‌ను కలవడంతో కలెక్టర్ ఎస్పీ ని కలవమన్నారు. ఎస్పీ , డిఎస్పీ ని కలిసి న్యాయం పొందమన్నారు. ఆ స్థలంలోపై వ్యక్తులు యువకులతో అసాంఘిక కార్యక్రమాలు చేపడుతున్నారు. మద్యం, గంజాయి సేవించడం, పేకాట ఆడడం ఈ ఫోటోలను ఉన్నతాధికారులకు చూపించి 164 బిఎన్ఎస్ఎస్ ను సక్రమంగా అమలు చేయాలని కోరగా అర్బన్ తహసిల్దారు తిరిగి 16న అలిపిరి ఎస్ హెచ్‌ఓకి ఆర్‌ఓసిఏ 182/2025 గా తాను ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని, అతిక్రమించిన వారిపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అయినా అలిపిరి పోలీసులు పట్టించుకోలేదు. దీంతో తిరిగి మంగళవారం సంపూర్ణమ్మ, నీరజ, వెంకటేశ్వర్లు అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం డీటీకి వినతిపత్రం సమర్పించారు. ఆ స్థలంలో ఎవరూ లేకుండా, రాత్రులు అసాంఘిక కార్యక్రమాలు జరక్కుండా చూడాలని కోరారు. తాసిల్దార్ ఇచ్చిన సెక్షన్ ను సక్రమంగా అమలు చేయాలని అభ్యర్థించారు.

## ఏకొల్లులో అంగన్వాడి పిలుస్తోంది



**దొరవారిసత్రం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఏకొల్లు గ్రామంలో మంగళవారం అంగన్ వాడి పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని అంగన్వాడి సూపర్వైజర్ అంకమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో కొత్తగా 3౦ పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో ప్రీ స్కూల్ కు నమోదు చేయించుకోవడం జరిగినది అన్ని తెలిపారు,ఈ పిల్లలు తల్లులకు ప్రీ స్కూల్ కార్యక్రమం గురించి అవగాహన కల్పించడం జరిగినది, పీపీ1,పీపీ2 బుక్స్ 0-3 సంవత్సరాలు పిల్లలకు నవచేతన,3-6 సంవత్సరం పిల్లలకు ఆధార్ శీలా మరియు కొత్త సిలబస్ గురించి తెలియజేయడమైనది,ప్రతి బిడ్డ మూడు సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూలుకు నమోదు చేసుకునేందుకు వీలుంటుంది, అన్న విషయంపై కూడా అవగాహన కల్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు లీలమ్మ.ప్రసున్న,పిల్లలు పిల్లలు యొక్క తల్లిదండ్రులు గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.